సీఎంను ప్రజలు క్షమించరు

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్

నిరసన వ్యక్తం చేస్తున్న రఘువీర్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి, డిసెంబర్ 9: సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగా తెలంగాణ తల్లి విగ్రహం ఆనవాళ్లు చెరిపేస్తే ప్రజలు క్షమించరని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ విమర్శించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. నల్ల కండువాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడారు. కేసీఆర్‌పై కక్షగట్టి, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడంలో ఆంతర్యమేమిటో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంత కవులు, కళాకారులు, రచయితలు, మేధావుల భావన పట్ల సోయిలేని రేవంత్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం,నాయకులు మేచినేని సంతోష్ రావు, తమ్మడవేని మల్లేశం, లాల్ మహ్మద్, సంకెండ్ల లక్ష్మణ్, పొలగాని సతీశ్, తొగరు శ్రీనివాస్, నాడెం మల్లారెడ్డి, కొండపెల్లి కృష్ణమూర్తి, కొత్త శ్రీధర్, కన్నం రమేశ్, చొప్పరి శేఖర్, అంకూస్, నిట్టు కొమురయ్య, నాడెం శ్రీధర్ పాల్గొన్నారు.

మంత్రి ఇలాఖాలో ఆధిపత్య పోరు

- కమాన్‌పూర్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న వర్గపోరు..
- సీఎం మీటింగ్‌కు ముందు నుంచీ పంచాయితీ..
- నాయకుల మధ్య కొరవడిన ఐక్యత

కమాన్‌పూర్, డిసెంబర్ 9 : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత నియోజకవర్గంలోఅధికార పార్టీలో ఆధిపత్య పోరు సాగుతున్నది. కాంగ్రెస్ పార్టీలో విభేదాలతో నాయకుల మధ్య వర్గ పోరు కొనసాగుతుంది. ఈ విషయం ఇప్పటికే పార్టీ పెద్దలకు చేరినా సయోధ్య కుదరలేదని సమాచారం. ఐక్యతతో పని చేయాలని పెద్దలు సూచించినా రెండు వర్గాల నాయకులు పెడిచెవిన పెడుతున్నారని, ఈ వర్గ పోరుతో వారు చేపడుతున్న కార్యక్రమాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ వర్గపోరుకు వేదికగా మారింది కమాన్ పూర్ మండలం. జిల్లాలో సీఎం పర్యటనకు ఒక రోజు ముందు ఇరువర్గాల మధ్య సయోధ్య కోసం పంచాయితీ జరిగినట్లు తెలిసింది. అంతకు ముందు కూడా మండలంలో నెలకొన్న వర్గపోరు కూడా పెద్దలకు చేరింది. యథావిధిగా పోటాపోటీగా ఐక్యత లేకుండా కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు. తాజాగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కూడా పోటాపోటీగా నిర్వహించడంతో మరోమారు వర్గ పోరు బహిర్గతమైంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాల నాయకులు ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట నడిరోడ్డుపై ఘర్షణ పడి పరస్పరం చేయి వేసుకున్న సంఘటన సంగతి తెలిసిందే. పార్టీ పెద్దలు పట్టించుకోకుండాతోనే అంతర్గత విభేదాలు ముదిరి పాకాన పడుతున్నాయని ఆ పార్టీ శ్రేణులే గుసగుసలాడుకుంటున్నాయి. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీలు రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ ఠాకూర్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. కానీ కమాన్‌పూర్ మండలంలో మాత్రం ఇంకా ఆ పదవుల్లో కొనసాగుతున్నట్లు ఇక్కడి పార్టీ నాయకులు చెలామణి అవుతున్నారు. ఇంతకీ కాంగ్రెస్ పార్టీలో కమిటీలు రద్దు అయ్యాయా.. లేవా..? మరోసారి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెల్లడిస్తే తప్ప కమాన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు బోధపడేలా లేదని ఆ పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడికి షోకాజ్ నోటీస్

కాంగ్రెస్ పెంచికలపేట గ్రామశాఖ అధ్యక్షుడు ఇరుగురాల శేఖర్‌కు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు సోమవారం షోకాజు నోటీస్ జారీ చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి శేఖర్‌పై అకారణంగా చేయి చేసుకున్న విషయం విషయం కాంగ్రెస్ పెద్దల దృష్టికి వెళ్లింది. దీనిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు. 24 గంటల్లో సమాధానం ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని నోటీసులో వెల్లడించారు.

ఇదేం ప్రజాపాలన!?

- పన్నెండైనా 'ప్రజావాణి'కి రాని పాలనాధికారులు
- అర్జీలు ఇచ్చినా తీరని సమస్యలు

పాలనాధికారులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

పెద్దపల్లి, డిసెంబర్ 9(నమస్తే తెలంగాణ): ప్రజావాణి పెద్దపల్లి జిల్లాలో అబాసుపాలవుతున్నది. అధికారులు సమయ పాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తున్నది. గతంలో ప్రజావాణిని ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించగా, ఇటీవల మధ్యాహ్నం ఒంటి గంట వరకే కుదించారు. అయితే, జిల్లా అధికారులు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రతిసారి ఉదయం 9 గంటల నుంచే కలెక్టర్ కోయ శ్రీహర్ష అందుబాటులో ఉండే వారు. కానీ, ఈ సోమవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు ధరణిపై వీడియో కాన్ఫరెన్స్‌తోపాటు సమీక్షా సమావేశాల్లో పాల్గొనాల్సి రావడంతో ప్రజావాణికి దూరంగా ఉన్నారు. మిగతా జిల్లా అధికారులు హాజరు కావాల్సి ఉన్నా.. 11.48 గంటల వరకు ఎవరూ రాలేదు. అర్జీలూ తీసుకోలేదు. ఇదే సమయంలో జడ్పీ సీఈవో నరేందర్‌తోపాటు మరో ఇద్దరు కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు రమాదేవి, జగదీశ్వర్‌రావు అర్జీలను స్వీకరించడం ప్రారంభించారు. ఆ తర్వాత కొద్ది సేపటికి అదనపు కలెక్టర్ వేణు వచ్చి అర్జీలను తీసుకున్నారు. సుమారు 12 గంటల వరకు అర్జీలు తీసుకునే వారు లేక జిల్లాలోని 13 రూరల్, ఒక అర్బన్ మండలాల నుంచి వచ్చిన అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

భూకబ్జా చేసినా పట్టించుకోవడం లేదు

మా గ్రామ అంబేద్కర్ కూడలిలో 16 గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. నాయకుడిగా చలామణి అయ్యే ఒక వ్యక్తి ఆ భూమిపై కన్నేశాడు. ఇప్పటికే రెండు గుంటల్లో ఇల్లు కట్టుకున్నాడు. మరో ఇల్లు కట్టడానికి ప్రయత్నం చేస్తే గ్రామస్తులమంతా కలిసి ఆపాం. ఆపినందుకు కబ్జాదారుడే ముగ్గురిపై కేసు పెట్టించిండు. ఆ తర్వాత కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. ఆర్డీవో వచ్చి చూసి వెళ్లాడు. కానీ, ఆ వ్యక్తి తిరిగి కబ్జాకు ప్రయత్నిస్తున్నాడు. ఎవరూ పట్టించుకోవడం లేదు. సర్కారు భూములు కబ్జా అవుతున్నా పట్టించుకోకపోతే ఎలా?. ఎవరికి చెప్పుకునేది.

- జీలకుంట గ్రామస్తులు, ఓదెల మండలం

విద్యార్థులకు బయోలజికల్ టాలెంట్ టెస్ట్

కమాన్‌పూర్, డిసెంబర్ 9 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు టీబీఎస్ఎఫ్ మండల బాధ్యులు టీ శంకర్, జీ మల్లేశ్ ఆధ్వర్యంలో సోమవారం బయోలాజికల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కమాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌తో పాటు రొంపికుంట జడ్పీహెచ్ఎస్, జూలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు టెస్టులో పాల్గొన్నారు. ఆర్. శ్రీవేణి, వి. శ్రీవరుణ్ తొలి రెండు స్థానాల్లో నిలవగా ఎంఈవో విజయ్‌కుమార్ సర్టిఫికెట్లు అందజేశారు. ఇక్కడ స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం సరళ, టీచర్లు పరిమళాదేవి, శిరోమణి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ముత్తారం, డిసెంబర్ 9: మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్షల్లో కేజీబీవీ విద్యార్థినులు సహస్ర, సాయికీర్తన ప్రతిభ చూపారు. ఈ నెల 18న జరగనున్నజిల్లా స్థాయి ప్రతిభా పోటీ పరీక్షలకు వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, టీచర్ రాధికను ప్రత్యేక కాధికారి స్వప్న అభినందించారు.

జ్యోతినగర్, డిసెంబర్ 9: తెలంగాణ జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మండలస్థాయి సైన్స్(జీవశాస్త్రం) టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు రామగుండం మండలంలోని 22మంది హాజరయ్యారు. జీవశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు గుళ్ల అంజన్‌కుమార్ టాలెంట్ పరీక్ష పత్రాన్ని విడుదల చేయగా విద్యార్థులు వారి ప్రతిభను చాటుకున్నారు. వీరిలో ఎన్టీపీసీ జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఏ ఆశ్రిత ప్రథమ స్థానం, కే సాయి కార్తీక్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ నెల 18న పెద్దపల్లిలో జరిగే జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షకు ఎంపికయ్యారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం జీ జయరాజు, జీవశాస్త్ర బోధన ఉపాధ్యాయులు ఉన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 9 : జూలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి మహ్మద్ సోహెల్, జూలపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి అభిలాష్, పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి దొంతిసరం మణికృష్ణ జిల్లాస్థాయి జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో సరస్వతి వెల్లడించారు. జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు మండలస్థాయి పోటీలు ఏర్పాటు చేశారు. ఎంఈవో, హెచ్ఎం లక్ష్మణ్, ప్రిన్సిపాల్ షాదుల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 9: ఈ నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అదనపు జిల్లా న్యాయస్థానం ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ సన్నాహక సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు పార్టీలు రాజీ కుదుర్చు కోవచ్చన్నారు. దీంతో ఎలాంటి అప్పీళ్లకు ఆస్కారం ఉండదన్నారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని రాజీకి వచ్చే నేరాలు చెక్‌బౌన్స్ కేసులు, క్రిమినల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, వరకట్న వేధింపులు, గృహహింస కేసులు రాజీ కుదుర్చు కోవచ్చన్నారు. రాజీ కుదుర్చుకునేందుకు పోలీసులు సహకరించాలన్నారు. ఇక్కడ రెండో ఆదనపు మెజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వా, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్‌రెడ్డి, కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహీదా ఫర్హీన్, గోదావరిఖని ఏసీపీ రమేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, సీఐలు ఇంద్రసేనరెడ్డి, ప్రవీణ్‌కుమార్, రాజ్‌గౌడ్, ఎస్ఐలు ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి సాయం

ధర్మారం, డిసెంబర్9: చామనపల్లికి చెందిన సుందరగిరి అనిత– శంకరయ్య దంపతుల కూతురు సరిత వివాహానికి కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (కెనడా) కొలుముల దామోదర్ యాదవ్ ఆర్థిక సాయం అందించారు. సరిత తండ్రి పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తల్లి కూలీనాలి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈనెల 27న వివాహం నిశ్చయమైంది. యువతి కుటుంబ పరిస్థితిని ఫౌండేషన్ ఇన్చార్జి వేల్పుల నాగరాజు ఎన్నారై కొలుముల దామోదర్‌కు ఫోన్లో వివరించారు. స్పందించిన దామోదర్ తన ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు పంపించారు. ఆ డబ్బులను సోమవారం యువతి తల్లిదండ్రులకు ఫౌండేషన్ ఇన్చార్జి నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

సుల్తానాబాద్, డిసెంబర్ 9 : ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో దివ్యా దర్శన్‌రావుకు పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విధి నిర్వహణలో క్షేత్ర స్థాయిలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని, ప్రత్యేక అధికారుల పాలనలో నిధుల సమస్యతో పాటు తీవ్ర పనిభారంతో ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఇక్కడ కార్యదర్శులు కంకణాల రాజేశ్ కుమార్, రమేశ్, రణధీర్, మంగా రెడ్డి, రాధ, అనిత, మౌనిక, ఆసియా, హేమలత ఉన్నారు.

ఉన్నత విద్య కోసం ..

మంథని/పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 9: వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన బాలికలు ఉన్నత విద్య కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో–ఆర్డినేటర్ దయా అరుణ సూచించారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, అన్నారు. పెద్దపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడారు. చదువుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుమలత, మంథని ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ కుమార్, సాధికారత కేంద్ర ఫైనాన్షియల్ లిటరసీ ఎస్ సంధ్యారాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిత, ముస్త్యాల అంగన్వాడీ టీచర్ నాగమణి పాల్గొన్నారు.

11న సీఎం కప్ టోర్నమెంట్

మంథని, డిసెంబర్ 9: ఈనెల 11న సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పూర్ణచందర్ సోమవారం తెలిపారు. మండలంలోని పంచాయతీల కార్యదర్శులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

ముత్తారం, డిసెంబర్ 9: సీఎం కప్ –2024 మండల స్థాయి పోటీలు మంగళవారం ప్రారంభమవుతాయని ఎంపీడీవో ఎం సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు 16న ప్రారంభమై 21 వరకు కొనసాగుతాయని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఎలిగేడు, డిసెంబర్ 9 : ఎలిగేడు మండలం రాములపల్లి, సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామాల మధ్య ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ యువకుడు మృతి చెందాడు. జూలపల్లి ఇన్‌చార్జి ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖనిలోని పవర్ హౌస్ కాలనీకి చెందిన సిరిసిల్ల కిరణ్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్నాడు. కిరణ్‌కు భార్య, కొడుకు ఉన్నారు. కిరణ్ పనులు ముగించుకుని కరీంనగర్ నుంచి జూలపల్లి మండలం చీమలపేటకు వచ్చి తన మిత్రుడిని కలిసి అక్కడి నుంచి గోదావరిఖనికి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో బైక్ అదుపు తప్పి ఎస్సారెస్పీ కెనాల్‌లో పడిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. వాహనంపై వెనక కూర్చున్న స్నేహితుడు గోదావరిఖనికి చెందిన పంచాల నరేశ్ చేయి విరిగి ప్రాణాలు దక్కించుకున్నాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

జూలపల్లి : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు..

ఓదెల : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు..

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

జూలపల్లి, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లుల చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో జూలపల్లి పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో జూలపల్లి, ఎలిగేడు మండలాల నుంచి మాజీ సర్పంచులు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని చేశారు. ఇక్కడ నాయకులు తానిపర్తి మోహన్‌రావు, మాడ కొండల్‌రెడ్డి, తంగెళ్ల కుమార్, చిలుముల లక్ష్మణ్, రాచర్ల కొండయ్య రాజా, పొలవేని వీరయ్య, కంకణాల జ్యోతిబసు, ఈర్ల మల్లేశం ఉన్నారు.

ముత్తారం, డిసెంబర్ 9: మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం పిలుపు మేరకు సోమవారం సీఎం ఇంటి ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు గాదం సవంతి శ్రీనివాస్, ఎర్రం శారద సదానందం, ఉప్పుల సుగుణ శ్రీనివాస్ ఉన్నారు.

మంథని రూరల్, డిసెంబర్ 9: పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా సోమవారం తెల్లవారుజామునే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి మంథని ఠాణాకు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రొడ్డ మమత శ్రీనివాస్, ఎరుకల తిరుపతమ్మ రవి, కన్నవేన పద్మ కొమురయ్య ఉన్నారు.

ధర్మారం,డిసెంబర్ 9: అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పూస్కూరు జితేందర్‌రావుతో పాటు జనగామ అంజయ్య, చెనెల్లి సాయికుమార్, కోమటిరెడ్డి లలిత బుచ్చిరెడ్డి, గంధం వరలక్ష్మి నారాయణ, రెడపాక ప్రమీల శ్రీనివాస్, సాగంటి తార కొండయ్య, సామంతల జానకి శంకర్‌ను తెల్లవారుజామున వారి ఇళ్లల్లో అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 9: అసెంబ్లీ ముట్టడికి తరలివెలుతున్న మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేసన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లు కాసర్ల తిరుపతిరెడ్డి, దొమ్మటి శ్రీనివాస్, మర్రి సంగీత మహేందర్ ఉన్నారు.

ఓదెల, డిసెంబర్ 9: తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ తరలివెళ్లిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. మండలం నుంచి మాజీ సర్పంచ్‌లు ఆళ్ల రాజిరెడ్డి, పల్లె ఓదెలు హైదరాబాద్‌కు సోమవారం తెల్లవారుజామున వెళ్లగా, అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా పొత్కపల్లి పోలీసులు ముందస్తుగా కొందరు మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్నారు.

ఓదెల, డిసెంబర్ 9: ఓదెలలో సోమవారం బయాలజీ టాలెంట్ టెస్ట్ –2024 నిర్వహించారు. ఓదెల హైస్కూల్ విద్యార్థిని తేజస్విని ప్రథమ బహుమతి సాధించింది. ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభిజ్ఞ కూడా జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు..

ముత్తారం : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు..

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 9: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ యాత్ర ప్రముఖ్ వొల్లేపు తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తానాబాద్, పెద్దపల్లిలో బైక్ రాల్లీ నిర్వహించనున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ బీజేపీ సీనియర్ నాయకులు శిరాలపు పర్వాతాలు, తంగెడ రాజేశ్వర్‌రావు, పొల్సాని సంపత్‌రావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేశ్, రాజేంద్రప్రసాద్, ఉమేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ధర్మారం,డిసెంబర్9: ధర్మారంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ధర్మారం ట్రాన్స్ కో ఏఏఈ ఎండీ ఖాసీం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సదస్సు ఉంటుందని వివరించారు.

జూలపల్లి, డిసెంబర్ 9 : ధర్మారం లో మంగళవారం నిర్వహించనున్న విద్యుత్ వినియోగదారుల సదస్సును జూలపల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణు గోపాలాచారి విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మంథని, డిసెంబర్ 9: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 15 ఏళ్ల వయసు పైబడిన విద్యార్థులు, యువతీయువకులు ఈ నెల 11న ఉదయం 10 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

ఓదెల: స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఓదెల, డిసెంబర్ 9: కొలనూర్ పాఠశాల పూర్వ విద్యార్థులు సేవలు అభినందనీయని, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఎంఈవో రమేశ్ పేర్కొన్నారు. ఇక్కడి హైస్కూల్ విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్‌లను పూర్వ విద్యార్థులు వితరణ చేశారు. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులందరికీ స్పోర్ట్స్ దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. పదో తరగతిలో ప్రతిభ చూపిన అక్కా,చెల్లెళ్లు రేగుల సంజన, సృజన, పల్లె సస్విత్‌ప్రసాద్‌లకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. 2019 నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.18లక్షల పైగా వ్యయంతో పాఠశాలలో సౌకర్యాలు, పిల్లలకు కావాల్సిన వస్తువులు అందించడం గొప్ప విషయమన్నారు. పూర్వ విద్యార్థులు దేవరకొండ సత్యనారాయణ, జీగురు ఐలయ్య, రవీందర్, రావికంటి నీలకంఠం, సురేందర్, పూసాల చందు, కారెంగుల శ్రీనివాస్, పీఈటీ ప్రణయ్, మోహన్‌గౌడ్, హెచ్ఎంలు యేసుదాస్, పద్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

మంథని, డిసెంబర్ 9: మంథని, ముత్తారం మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంథని,